క్లుప్తంగా

గాంధీ విగ్రహావిష్కరణ



గాంధీజి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రపంచ ఆర్యవైశ్య సంఘం నాయకులు

బొండపల్లి: గాంధీ జయంతిని పురస్కరించుకుని ప్రపంచ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండలంలోని చామలవలస గ్రామంలో ఆ సంఘం జిల్లా నాయకుడు బత్తుల కామేష్ ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ కాంస్య విగ్రహాన్ని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వి.సత్యనారాయణ బుధవారం ఆవిష్కరించారు. గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ నాగరాజు, మండల అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు ఉప్పల ఈశ్వరరావు, గ్రామ సర్పంచ్ తాడ్డి రమణమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు తాడ్డి ప్రకాశరావు,తాడ్డి చందు, తవ్వా మోహనరావు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ హక్కులపై అవగాహన



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి ప్రేమలత

చీపురుపల్లి: అరవై ఏళ్లు దాటిన సీనియర్ సిటిజన్స్‌కు రాజ్యాంగంలో హక్కులు పొందుపరచబడ్డాయని, వాటిని వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక కోర్టు జూనియర్ సివిల్ జడ్జి వై.ప్రేమలత చెప్పారు. అంతర్జాతీయ సీనియర్ సిటిజన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కోర్టు హాల్‌లో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వృద్ధులను గౌరవంగా చూసుకోవాలని, వృద్ధ తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత పిల్లలదేనని చెప్పారు. కార్యక్రమంలో న్యాయవాదులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



వృద్ధురాలికి బియ్యం అందజేస్తున్న గాయత్రీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

లక్కవరపుకోట: మండలంలోని రేగ గ్రామంలో ఆ గ్రామానికి చెందిన గాయత్రి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలకు బుధవారం నిత్యా వసర సరుకులు పంపిణీ చేశారు. సంస్థ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని గాయత్రీదేవి ఆలయం వద్ద గ్రామ పెద్దలను సన్మానించారు. కార్తీకమాసంలో అయ్యప్ప,భవానీ మాలధారణ భక్తుల స్నానాలకు ఆలయం వద్ద ట్యాప్‌లు ఏర్పాటు చేశారు. గ్రామంలోని వీధులకు స్వాతంత్ర్య సమరయోధుల పేర్లతో బోర్డులు ఏర్పాటు చేశారు. ఎంపీటీసీ బొడ్డు గణపతి, మాజీ సర్పంచ్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయ వస్త్రధారణ పోటీలు



సంప్రదాయ వస్త్రధారణలో విద్యార్థినులు

శృంగవరపుకోట: స్థానిక వివేకానంద విద్యాసంస్థల్లో గాంధీ జయంతి సందర్భంగా బుధవారం 'ఇండియన్ ట్రెడిషినల్ వేర్ ఫ్యాషన్ షో కాంపిటీషన్' నిర్వహించారు. ముందుగా జాతిపిత గాంధీజి, లాల్ బహదూర్‌శాస్త్రిల చిత్రపటాలకు నివాళులర్పించారు. పోటీల్లో కళాశాల విద్యార్థినులు దేశంలో వివిధ రాష్ట్రాల మహిళలు కట్టుబాట్లు తెలియజేసేలా సంప్రదాయ వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. విద్యార్థులు పంచెకట్టుతో హాజరయ్యారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా హాజరైన తాతా రావు, కోటేశ్వరరావు, లక్ష్మి, వివేకానంద విద్యాసంస్థల వ్యవస్థాపకులు సీహెచ్.ఆర్.కె.ప్రసాద్, ప్రిన్సిపాల్ భాస్కరరావు విద్యార్థులకు భారత దేశంలోని విభిన్న సంస్కృతులు, వాటి ఔన్నత్యాన్ని వివరించారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం



పంచాయతీ కార్యదర్శి కుమారిని సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రవికుమార్, ఉపసర్పంచ్ లక్ష్మి

జామి: మండలంలోని జె.డి.వలస పంచాయతీ కార్యదర్శి కుమారికి బదిలీ కావడంతో ఆ గ్రామ సచివాలయంలో గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది బుధవారం సన్మానించారు. అంతకు ముందు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.ఉపసర్పంచ్ మెరపల లక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, గ్రామపెద్దలు ఎం.సత్యనారాయణ, గాడి సత్యం, ఎర్నిబాబు ఎ,శంకరరావు పాల్గొన్నారు.

జాతిపిత ఆశయ సాధనకు కృషి చేద్దాం



కొత్తవలస: అర్థన్నపాలెంలోని క్యాంపు ఆఫీస్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన ఆదర్శాలను, సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుదామని ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు అన్నారు. గాంధీజీ జయంతిని చీపురుపల్లి, గజపతినగరం, శృంగవరపుకోట నియోజకవర్గాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాల యాల్లో బుధవారం ఘనంగా నిర్వ హించారు. గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చీపురుపల్లి సబ్ జైల్‌లో జూనియర్ సివిల్ జడ్జి వై.ప్రేమలత రిమాండ్ ఖైదీలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



శృంగవరపుకోట: ఎస్.కోట గాంధీపార్కులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



చీపురుపల్లి: సబ్‌జైల్‌లో రిమాండ్ ఖైదీలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న జూనియర్ సివిల్‌జడ్జి ప్రేమలత



లక్కవరపుకోట: మల్లివీడులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు



గుర్ల: భూపాలపురం పంచాయతీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు



శృంగవరపుకోట: ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గాంధీజి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ రఘురాజు, తదితరులు



జామి: ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ సతీష్, తదితరులు



బొండపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్ రాజేశ్వరరావు, ఉద్యోగులు



గజపతినగరం: గజపతినగరం కోర్టు ఆవరణలో మొక్కలు నాటుతున్న న్యాయవాదులు



బొండపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ చలంనాయుడు, అధికారులు



చీపురుపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ, తదితరులు



గజపతినగరం: మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ జ్ఞానదీపిక, జెడ్పీటీసీ తవుదు



చీపురుపల్లి: చీపురుపల్లి గాంధీబొమ్మ జంక్షన్‌లో బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



లక్కవరపుకోట: ఎంపీడీఓ కార్యాలయంలో మహాత్ముడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్యాలయ అధికారులు, స్థానికులు



లక్కవరపుకోట: తహసీల్దార్ కార్యాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రెవెన్యూ ఉద్యోగులు



కొత్తవలస: ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కార్యాలయ ఉద్యోగులు



కొత్తవలస: తహసీల్దార్ కార్యాలయంలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న రెవెన్యూ ఉద్యోగులు



మెరకముడిదాం: ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ రత్నం, ఉద్యోగులు



శృంగవరపుకోట: ఎస్.కోట గాంధీపార్కులో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న సీఐ రమణమూర్తి



గజపతినగరం: ప్రతిభ డిగ్రీ కళాశాలలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న కళాశాల సిబ్బంది



గంట్యాడ: ఎంపీడీఓ కార్యాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు



దత్తిరాజేరు: చినకాద గ్రామ సచివాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిబ్బంది



గజపతినగరం: గజపతినగరంలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ పావని, నాయకులు



లక్కవరపుకోట : ఎల్.కోట బాలికల గురుకుల పాఠశాలలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పాఠశాల సిబ్బంది



గజపతినగరం: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్ఫూర్తివాకర్స్ క్లబ్ సభ్యులు



వేపాడ: దబ్బిరాజుపేటలో వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



శృంగవరపుకోట: ఎస్.కోట గ్రంథాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పాఠకులు



వేపాడ: .జగ్గయ్యపేటలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పెద్దలు,యూత్

సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగించుకోండి



మాట్లాడుతున్న ఎస్ఈ లక్ష్మణరావు

శృంగవరపుకోట: పీఎం జన్‌మన్ కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న సూర్యఘర్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎం.లక్ష్మణరావు సూచించారు. కిల్తంపాలెం పంచాయతీ పరిధిలోని దెప్పూరు గ్రామస్తులకు విద్యుత్‌శాఖ అధికారులు బుధవారం అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఎస్ఈ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రధానంగా గిరిశిఖర గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడంలో సూర్యఘర్ పథకం చాలా ప్రయోజనకారిగా ఉంటుందన్నారు. ఈ పథకం ద్వారా తక్కువ ఖర్చుతో ఇళ్లకు విద్యుత్ అందుతుందని, గాలులు, తుఫానుల వంటి వాటి ప్రభావం ఏమీ ఉండదని చెప్పారు. స్థానిక విద్యుత్‌శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపిక



కొత్తవలస: రాష్టస్థాయి పోటీలకు ఎంపికైన వీరభద్రపురం గ్రామ విద్యార్థులతో కోచ్ రాంబాబు

జామి: విద్యార్థిని తేజశ్వినిని అభినందిస్తున్న జిల్లా కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు,తదితరులు

కొత్తవలస: రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ కరాటే పోటీలకు మండలంలోని వీరభద్రపురం గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారని కోచ్ కె.రాంబాబు బుధవారం తెలిపారు. జిల్లా కేంద్రం విజయనగరంలోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో ఈనెల1వ తేదీన నిర్వహించిన జిల్లాస్థాయి కరాటే పోటీల్లో వీరభద్రపురం గ్రామానికి చెందిన 12 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అండర్–14 విభాగంలో స్థానిక సూర్యో దయ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న చింతాడ నిఖిల్ ప్రథమ స్థానం, ఉమామహేశ్వరరావు ద్వితీయ స్థానంలో నిలిచారు. అండర్–17 విభాగంలో అదే పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి గనివాడ సాయిచైతన్య ప్రథమ స్థానం సాధించగా, మోడల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఏ.మోహన్‌ప్రకాష్ ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరు త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరఫున ప్రాతిని ధ్యం వహిస్తారని కోచ్ తెలిపారు. విద్యార్థులను, కోచ్‌ను గ్రామస్తులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు.

జామి నుంచి తేజశ్విని..

జామి: ఎస్.కోటలోని సీతంపేట హోలీస్పిరిట్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని కె.వై.తేజశ్విని అండర్–17 విభాగంలో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ కరాటే పోటీలకు ఎంపికైంది. విద్యార్థినిని జిల్లా కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, సెక్రటరీ బి.వి.అప్పారావు, కోచ్ వంశీ తదితరులు అభినందించారు.

అరిగిపాలెంలో పారిశుద్ధ్య పనులు

వేపాడ: మండలంలోని అరిగిపాలెం గ్రామంలో సర్పంచ్ దుల్ల లక్ష్మి బుధవారం పారిశుద్ధ్య పనులు చేయించారు. పారిశుద్ధ్య కార్మికులు వీధి కాలువల్లో పూడికతో పాటు వీధి రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రజలు చెత్తను కాలువల్లో పారబోయకుండా డస్ట్‌బిన్‌లలో వేసి ఇళ్ల వద్దకు వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు అందజేయాలని సర్పంచ్, పంచాయతీ సిబ్బంది సూచించారు.

ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందికి బదిలీ

దత్తిరాజేరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సాయి కుమార్‌కు విజయనగరం జిల్లా పరిషత్ కార్యాలయానికి బదిలీ అయ్యింది కార్యాలయ అధికారులు బుధవారం తెలిపారు. ఆయన స్థానంలో జిల్లాపరిషత్ నుంచి నవీన్ ఇక్కడికి రానున్నారు. అలాగే టైపిస్ట్ సత్యనారాయణకు బొండపల్లి మండల పరిషత్ కార్యాలయానికి బదిలీ అయ్యింది.

కోస్టల్ క్లీన్‌లో జియో



జియో వ్యవస్థాపకులు రామకృష్ణకు ప్రశంసా పత్రం అందజేస్తున్న అధికారులు

శృంగవరపుకోట: స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా చేపట్టిన విశాఖపట్నం ఆర్.కె.బీచ్‌లో యువజన మంత్రిత్వ శాఖ కోస్టల్ క్లీనెస్ డ్రైవ్‌ను బుధవారం నిర్వహించింది. కార్యక్రమంలో స్థానిక జియో(గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్) స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు బి.రామకృష్ణ, హృషికేష్, తదితరులు పాల్గొని సేవలందించారు. పర్యావరణ పరిరక్షణ కోసం వీరు ఏన్నో ఏళ్లుగా చేస్తున్న సేవలను అభినం దించి యువజన మంత్రిత్వ శాఖ డైరెక్టర్ సారా జయల్ స్వాక్స్, ఎన్.ఎస్.ఎస్ రాష్ట్ర యువజన అధికారి సయ్యద్, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి జి.మహేశ్వరావు తదితరులు ప్రశంసాపత్రాలను ఇచ్చి సత్కరించారు.

నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు



దుర్గాదేవి విగ్రహాన్ని అంబటివలసకు తీసుకువస్తున్న గ్రామస్తులు

బొండపల్లి: మండలంలోని అంబటివలస సంతోషిమాత ఆలయ ఆవరణలో గురువారం నుంచి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు గుమ్మా నర్సింహమూర్తి, సంతోష్‌కుమార్ తెలిపారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మండపంలో ప్రతిష్ఠించేందుకు దుర్గాదేవి అమ్మవారి విగ్రహాన్ని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం నుంచి బుధవారం డప్పులు, మంగళవాయిద్యాలు, పులివేషాలు నడుమ గ్రామానికి తీసుకువ చ్చారు. గురువారం ఉదయం ఆరు గంటలకు గణపతి పూజతో ఉత్సవాలను ప్రారంభించనున్నట్లు అర్చకులు తెలిపారు.

దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ



దివ్యాంగులకు కృత్రిమ కాళ్లను తొడుగుతున్న ఆర్డీఓ కీర్తి

కొత్తవలస: మండలంలోని మంగళపాలెం వద్ద ఉన్న గురుదేవా చారిటబుల్ ట్రస్టులో 150 మంది దివ్యాంగులకు ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌బాబు ఆధ్వర్యంలో బుధవారం కృత్రిమ అవయవాలు, కాలిపర్స్, వీల్ చైర్స్, ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. విశాఖపట్నం జిల్లాలోని సీతమ్మధార వద్ద గల క్షత్రియ కల్యాణ మండపం సంక్షేమ సమితి సహకారంతో చేపట్టిన కృత్రిమ అవయవాలు, ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి విజయనగరం ఆర్డీఓ దాట్ల కీర్తి అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు గురుదేవా ట్రస్టు అందిస్తున్న సేవలు అభినందనీయం, స్ఫూర్తిదాయకమన్నారు. నిస్వార్థంతో దివ్యాంగుల సేవలో పరితపిస్తున్న ట్రస్టు చైర్మన్ జగదీష్‌బాబును ఆమె అభినందించారు. అంతకుముందు ట్రస్టుకు చెందిన సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రి, నిర్మాణంలో ఉన్న క్యాన్సర్ ఆస్పత్రి, కృత్రిమ అవయవాల తయారీ యూనిట్‌ను ఆమె పరిశీలించారు. కృత్రిమ అవయవాలు తయారీ విధానం,ట్రస్టు సేవలను జగదీష్‌బాబు ఆమెకు వివరించారు. క్షత్రియ సంక్షేమ సమితి,ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలి



ఒంటరి వృద్ధులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న సీఐ గోవిందరావు

కొత్తవలస: ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలని, ఎదుటవారికి సహాయపడాలని విశాఖ జిల్లా ఆరిలోవ సీఐ గోవిందరావు సూచించా రు. మండలంలోని తుమ్మికాపల్లిలో ఫర్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్టు వార్షికోత్సవం సందర్భంగా బుధవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అతిథిగా హాజరైన సీఐ గోవిందరావు చేతుల మీదుగా 42 మంది ఒంటరి వృద్ధులకు పెందుర్తికి చెందిన వెంకటాద్రి వాకర్స్ క్లబ్ సహకారంతో నిత్యావసర సరుకులు అందజేశారు. దాతల సహకారంతో అన్నదానం నిర్వహించారు. విశాఖపట్నం మెడికవర్ ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో తుమ్మికాపల్లితో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలకు వైద్యపరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే ఏఎస్‌రాజ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 25 మంది యువకులు రక్తదానం చేశారు. దాతలకు సీఐ ప్రశంసాపత్రాలు అందజేశారు. ట్రస్టు చైర్మన్ విశ్వనాథ హరికుమార్, సభ్యులు,పలువురు వైద్యులు, దాతలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటిద్దాం



పరిశుభ్రత పాటిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజలు, ఉపాధి, సచివాలయ సిబ్బంది

వేపాడ: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఉపాధి హామీ పథకం ఏపీఓ ఆదిలక్ష్మి సూచించారు. స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లా డుతూ నివాస పరిసరాల్లో చెత్త, మురుగునీరు నిల్వలేకుండా చూసుకోవాలని, ఎక్కడపడితే అక్కడ చెత్తపారబోయవద్దని సూచించారు. ప్రజలను చైతన్యవంతం చేసేందుకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు గ్రామాల్లో స్వచ్ఛతా హి సేవ పేరిట కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. అనంతరం స్థానికులతో పరిసరాల పరిశుభ్రత పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఎంసీఓ రాంబాబు, గ్రామపెద్దలు గుమ్మడి భారతి, మిరపాక రమణ, ఏ.ముత్యాలునాయుడు, సచివాలయ, అంగన్‌వాడీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.